నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025
suryachitramagazine@gmail.com





# జక్కన్నతో జర జాగ్రత్త...!






నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



**రాజమౌళితో సినిమా తీస్తే నెక్ట్స్ సినిమాలో ఆ హీరోకి ఫ్లాప్ లు తప్పవా? ఇప్పుడు ఆచార్యకు సినిమాకు డిజాస్టర్ టాక్ రావడంతో రామ్ చరణ్ చుట్టూ ఇదే వార్త తిరుగుతోంది.**

**రాజమౌళితో సినిమా తీస్తే నెక్ట్స్ సినిమాలో ఆ హీరోకి ఫ్లాప్‌లు తప్పవా? ఇప్పుడు 'ఆచార్య'కు సినిమాకు డిజాస్టర్ టాక్ రావటంతో రామ్‌చరణ్ చుట్టూ ఇదే వార్త తిరుగుతోంది. వాస్తవానికి మొదట ఆచార్యలో రామ్ చరణ్ ది జస్ట్ క్యామియో రోల్ అన్నారు. కానీ, ఆర్.ఆర్.ఆర్ విడుదల తర్వాత రామ్ చరణ్‌కు దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్, కథ డిమాండ్‌ను బట్టి సిద్ధ క్యారెక్టర్‌ను పెంచి... 'ఆచార్య'లో కీలక పాత్రలా మారేలా చేశారు.**

**సో, ఆర్.ఆర్.ఆర్ గ్రాండ్ విక్టరీ తర్వాత రామ్ చరణ్ కు ఫ్లాప్ పడి... రాజమౌళి సెంటిమెంట్ మరోసారి రుజువైందని చాలా మంది ఫ్యాన్స్ నమ్ముతున్నారు.**

వాస్తవానికి ఈ విషయంపైన ఇంత చర్చ జరగకపోయేది. ఆచార్య ప్రీ రిలీజ్ ఫంక్షన్ లో ఎస్ ఎస్ రాజమౌళిని చీఫ్ గెస్ట్ గా పిలిచారు. ఆ తర్వాత ఆయన్ను ఘనంగా సన్మానించిన చిరంజీవి... ఆ తర్వాత రాజమౌళి గురించి మాట్లాడారు. ఆర్.ఆర్.ఆర్ లాంటి గొప్ప సినిమాలో రామ్ చరణ్ ను ఓ భాగం చేసినందుకు కృతజ్ఞతలు చెప్పిన చిరంజీవి అందుకు ప్రతిఫలంగా రాజమౌళి చుట్టూ ఉన్న ఓ మిత్ ను బ్రేక్ చేస్తామంటూ ప్రకటించారు.

ముందు చిరంజీవే ఈ టాపిక్ ను పాయింట్ అవుట్ చేసి మాట్లాడిన తర్వాత... విడుదలైన 'ఆచార్య' డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. చిరంజీవి, రామ్ చరణ్ ల మేనియాను దాటుకుని ఈ స్థాయిలో 'ఆచార్య' నెగటివ్ టాక్ తెచ్చుకుంటుందని బహుశా ఎవరూ ఊహించి ఉండరు. నిజంగా రాజమౌళి సినిమాలో యాక్ట్ చేసిన తర్వాత హీరోకు ఫ్లాప్ లు ఎందుకు పడుతున్నాయి. ఓసారి క్లియర్ గా విశ్లేషించే ప్రయత్నం చేద్దాం.

### రాజమౌళి లార్జ్ దేన్ ది లైఫ్ క్యారెక్టర్లు:

ఎస్.ఎస్. రాజమౌళి... ఈ పేరు గురించి ఈ పేరు క్రియేట్ చేసే బ్రాండ్ గురించి కొత్తగా చెప్పుకోవాల్సిన పనిలేదు. బాహుబలి తర్వాత దేశవ్యాప్తంగా మోస్ట్ టాలెంటెడ్, క్రియేటెడ్ డైరెక్టర్‌గా జక్కన్న సంపాదించుకున్న పేరు అంతా ఇంతా కాదు. కానీ రాజమౌళి తీస్తున్న ఈ మాగ్నం ఓపస్ లు, గ్రాండియర్ లే హీరోల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయా? అంటే కొంత మేర అవుననే చెప్పాలి. ఎందుకంటే రాజమౌళి ఓ మాస్టర్ స్టోరీ టెల్లర్. తన కథలో ఏ పాత్ర ఎలా నటించాలి? ఏ నటుడి నుంచి ఎంత యాక్టింగ్ రాబట్టుకోవాలి? నటుల బాలలేంటీ బలహీనతలు ఏంటీ? ఇలా ప్రతీ అంశంలోనూ పిన్ పాయింటెడ్‌గా ఉంటారు రాజమౌళి. ఓ నటికో, నటుడికో ఉన్న హై పాయింట్ యాక్టింగ్ లెవల్ ను టచ్ చేసే వరకూ జక్కన్న నిద్రపోడు. టేక్ ల మీద టేక్ లు చేయించి వాళ్లను లార్జర్ దేన్ ది లైఫ్ క్యారెక్టర్లుగా మార్చేస్తాడు. 'బాహుబలి'లో ప్రభాస్ క్యారెక్టర్ ఎంతుంటుందో... శివగామిగా రమ్యకృష్ణ, బిజ్జల దేవుడిగా నాజర్, కట్టప్పగా సత్యదేవ్, భల్లాల దేవుడిగా రానా, దేవసేనగా అనుష్క ఇలా చెప్పుకుంటూ వెళితే ప్రతీ క్యారెక్టర్ లోనూ ఆ పాత్రలు పోషించిన నటులు తమ కెరీర్ బెస్ట్ ఇచ్చారని చెప్పుకోవచ్చు. మరి, ఆ స్థాయిలో నటించిన నటులు తర్వాత సినిమాలకు సాధారణ, అతి మామూలు స్క్రిప్ట్ లు తీసుకుంటే ఏమవుతుంది? పొటెన్షియాలిటీ ఉండి కూడా... తర్వాత సినిమాల్లో సాధారణ క్యారెక్టర్లు ప్లే చేస్తే ప్రేక్షకుడు మళ్లోసారి శాటిస్ ఫై కావటం కష్టం అని చెప్పుకోవచ్చు.

### రాజమౌళి ఇచ్చే ఎలివేషన్లు

ఇది ప్రత్యేకంగా హీరోల విషయంలో చెప్పుకోవాలి. జక్కన్న సినిమాల్లో ఉండే ఎమోషనల్ మూమెంట్స్, ఆ సినిమా టిక్ హై ను మరింత స్థాయికి తీసుకెళ్లేలా ఎలివేషన్లు క్రియేట్ చేసుకుంటారు రాజమౌళి. 'మగధీర'లో వంద మంది సైనికులతో యుద్ధం, 'బాహుబలి'లో యుద్ధ సన్నివేశాలు, భల్లాల దేవుడి పట్టాభిషేకం, RRRలో హీరోల ఇంట్రడక్షన్ సీన్లు, ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ ఫైట్ లు ఇలా ఏ సినిమా చూసుకున్నా కూడా

# జక్కన్నతో జర జాగ్రత్త...!






3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025



2వపేజీ తరువాయి...

హీరోలకు రాజమౌళి ఇచ్చే ఎలివేషన్లు ఓ రేంజ్ లో ఉంటాయి. మరి అ లాంటి తర్వాతి సినిమాలో సాధారణంగా ఓ బోయ్ అన్ నెక్ట్ డోర్ అన్నట్లు క్యారెక్టర్లు ఉంటే ఆడియెన్స్ అంత త్వరగా తీసుకోలేరు.

### హీరోల స్క్రిప్ట్ సెలెక్షన్స్:

ఒక్కసారి రాజమౌళి సినిమాలో చేసిన తర్వాత, ఆ తర్వాత ఫ్లాప్ అయ్యాయ్ అని చెప్పుకుంటున్న స్క్రిప్ట్ లు చూస్తే అర్ధమవుతుంది. 'స్టూడెంట్ నెంబర్ 1' చేసిన తర్వాత ఎన్టీఆర్ 'సుబ్బు' స్క్రిప్ట్ సెలెక్ట్ చేసుకున్నాడు. 'సింహాద్రి' తర్వాత 'ఆంధ్రావాలా', 'యమదొంగ' తర్వాత 'కంత్రీ'... ఇలా మూడు కూడా ఫెయిలైన సబ్జెక్ట్ లే. 'ఆంధ్రావాలా'కు చెప్పుకోవటానికి ఓ లైన్ అన్నా ఉం టుంది. కానీ, 'సుబ్బు', 'కంత్రీ' సినిమాలు అయితే మరీ వీక్ సబ్జెక్ట్ లు. అందుకే బాక్సాఫీస్ దగ్గర ఫెయిల్ అయ్యాయి. రామ్ చరణ్ సంగతి తీసుకున్నా అంతే 'మగధీర' లాంటి భారీ బ్లాక్ బస్టర్ ను అందుకున్న రామ్ చరణ్... ఆ తర్వాత 'ఆరెంజ్' లాంటి కాన్సెప్ట్ తీసుకున్నాడు. వాస్తవానికి 'ఆరెంజ్' ఓ డిఫరెంట్ ప్రయోగం. కానీ, 'మగధీర' లాంటి భారీ హిట్ పడిన తర్వాత చరణ్ మీద ప్రేక్షకుల అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. అలాంటి నటుడి నుంచి 'ఆరెంజ్' లాంటి స్క్రిప్ట్ ను అసలు ఊహించలేదు ఫ్యాన్స్. వాస్తవానికి 'ఆరెంజ్'కు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. మ్యూజిక్ కానీ... సాంగ్స్ కానీ... ఆ డిఫరెంట్ కాన్సెప్ట్ కు కానీ ఇప్పటికీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. కానీ అప్పుడు మాత్రం నిర్మాత నాగబాబు లైఫ్ నే మార్చేసిన సినిమా అది. ఆ సినిమా మిగిల్చిన నష్టాల నుంచి కోలుకోవటానికి ఆయనకు చాలా సమయమే పట్టింది. ఇప్పుడు 'ఆచార్య' కూడా అంతే. 'రంగస్థలం' సినిమా తర్వాత ఆర్సీ లోని నటుడిని ప్రేక్షకులు బాగా దగ్గరగా గమనించటం ప్రారంభించారు. ఆర్.ఆర్.ఆర్ లో రామ్ చరణ్ యాక్టింగ్ తారక్ కు ధీటుగా ఉంటుంది. తారక్ ది ఎక్స్ ప్రెసివ్ ఫేస్... ఎమోషన్స్ ను ముఖంలోనే చూపించగల సామర్థ్యం ఉన్న నటుడు. కానీ చరణ్ కి 'ఆరెంజ్'లో పెర్ ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న క్యారెక్టర్ ఆర్.ఆర్.ఆర్ వరకూ పడలేదనే చెప్పాలి. అందుకే ఆర్.ఆర్.ఆర్ లో చెలరేగిపోయాడు. ఆ స్ట్రగుల్ ను, తన కున్న లక్ష్యాన్ని కళ్లతోనే పలికిస్తూ రగులుతున్న అగ్నిపర్వతంలా చరణ్ నటించాడు. ఓ సందర్భంలో తారక్ ఫ్యాన్స్ కూడా రామ్ చరణ్ కు సినిమాలో రాజమౌళి ఎక్కువ స్కోప్ ఇచ్చారు ఫీల్ అయ్యారు అంటే అర్థం చేసుకోవచ్చు... చరణ్ ఏ రేంజ్ లో చెలరేగిపోయాడో. మరి అంత నిరూపించుకున్న చరణ్... 'ఆచార్య' లాంటి వీక్ కాన్సెప్ట్ ఎందుకు ఒప్పుకున్నారని ఫ్యాన్స్ కూడా ఫీల్ అవుతున్నారు. తండ్రీ కొడుకులు కలిసి ఫుల్ ఫ్లెడ్జ్ గా యాక్ట్ చేస్తున్నారని ఆనంద పడాలో? ఎక్కడా పట్టులేని కథలో కనిపించారని బాధపడాలో? అర్థం కాక మెగా అభిమానులు తలలు పట్టుకున్నారు.

### రాజమౌళి

రాజమౌళి సినిమాలు తీస్తున్నారు అంత స్థాయిలో అంచనాలను సినిమా సినిమాకు పెంచుకుంటున్నారు. నెక్ట్ వచ్చే సినిమాల అంచనాలను ఆయన ఎలా అందుకోగలుగుతున్నారు అది కూడా పాయింటే కదా. రాజమౌళి కాలంతో ప్రయాణం చేసే వ్యక్తి కాదు. కాలానికి ముందుకు ఆలోచించగలుగుతున్నాడు కాబట్టే ఈ రోజు జాతీయ స్థాయిలో తెలుగు జ ా ం డ ా ఎగురవేస్తున్నారాయన. ప్రయోగాలు చేయటానికి కూడా ఏ మాత్రం వెనుకాడరు ఆయన. 'మగధీర' తర్వాత రామ్ చరణ్ 'ఆరెంజ్' ఎలాంటి ప్రయోగమో? 'మగధీర' తర్వాత రాజమౌళి సునీల్ లాంటి కమెడియన్ కు లీడ్ రోల్ ఇచ్చి చేసిన 'మర్యాదరామన్న' కూడా అలాంటి ప్రయోగమో. మరి 'మర్యాద రామన్న' ఎలా హిట్ అయ్యింది? అసలు లీడ్ రోల్ లో ఏ హీరో లేకుండా నాని లాంటి హీరోకి క్యామియో రోల్ ఇచ్చి 'ఈగ' లాంటి ఓ ప్రాణితో సినిమా తీశాడు కదా రాజమౌళి! మరి, ఆయన ధైర్యమేంటీ? తన ధైర్యం తనే. కథలో బలం ఉండాలి. కథనంలో పట్టు ఉండాలి. ఆడియెన్స్ ఎడ్రినలిన్ రష్ పెంచాలి. ఇదే రాజమౌళికి తెలిసింది. హీరో అంటే డైరెక్టర్ చెప్పే కథే కాదు సినిమా ట్రీట్మెంట్ ఏంటీ? ఇప్పుడు జనరేషన్‌కి ఎంత రీచ్ అవుతుంది? ఎలాంటి కథలు ఎంచుకుంటే అవుట్ ఆఫ్ ది బాక్స్ జనాలు ఆదరిస్తారు. మార్కెట్ ఏంటీ...సింగిల్ ఇండివ్యుడుల్ గా వెళ్లే ఎలా ఉంటుంది. మల్టీస్టారర్ లో వెళ్లే ఎలా ఉంటుంది. కమర్షియల్ వయబులిటీ ఎంత...ఎక్కడెక్కడ మార్కెట్ ఉంది. ఇలా మొత్తం స్టడీ చేసుకోవాల్సిన బాధ్యత నిర్మాతలు, డైరెక్టర్ లకే కాదు... హీరోలపైనా ఉంటుంది. ఈ విషయాలన్నీ ఆలోచిస్తారు కాబట్టే ప్రతీ సినిమాకు రాజమౌళి ఓ మెట్టు పైకె ఎక్కుతున్నారు ఎక్కడా తడబడటం లేదు.

### ప్రేక్షకులు

చివరిగా చెప్పుకోవాల్సింది ప్రేక్షకుల గురించే. వాళ్ల పల్స్ ను పట్టడం ఎవరి తరం కాదు. ఎప్పుడు ఏ సినిమా హిట్ అవుతుందో ఎవరికీ తెలియదు. హిట్టు సినిమా ఇలా తీయాలి అనే బుక్ రాసిన డైరెక్టర్ హిట్ సినిమా తీయలేకపోవచ్చు. ఇది చేశారు కాబట్టే ఫెయిలయ్యారు అని చెప్పే నా లాంటి రివ్యూయర్స్ కూడా ఓ సీన్ ను నెరేట్ చేయలేకపోవచ్చు. సినిమా అనేది పూర్తిగా ప్రేక్షకుడి అభిరుచి. క్లాస్ మాస్ తేడా లేకుండా ఎక్కువ శాతం మంది రీచ్ అవ్వగలిగితే సినిమా హిట్టే. అంతే కానీ రాజమౌళి సినిమాలో చేస్తే ఫ్లాపే..ఫలానా వ్యక్తి తీస్తే అన్నీ హిట్లే లాంటివి కేవలం నమ్మకాలు గానే మిగిలిపోతాయి తప్ప సినిమాలు ఆడించవు.

### ఇక ప్రస్తుతం మహేష్ వంతు

మహేష్‌బాబు ఇక ఆయన క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. మరి ఆయన సినిమా 'వారణాసి' జక్కన్న చేతిలో ఉంది. వారణాసి

## రాజమౌళి ఇచ్చే ఎలివేషన్లు

ఇది ప్రత్యేకంగా హీరోల విషయంలో చెప్పుకోవాలి. జక్కన్న సినిమాల్లో ఉండే ఎమోషనల్ మూమెంట్స్, ఆ సినిమా టిక్ హై ను మరింత స్థాయికి తీసుకెళ్లేలా ఎలివేషన్లు క్రియేట్ చేసుకుంటారు రాజమౌళి. 'మగధీ ర'లో వంద మంది సైనికులతో యుద్ధం, 'బాహుబలి'లో యుద్ధ సన్నివేశాలు, భళ్లాల దేవుడి పట్టాభిషేకం, RRRలో హీరోల ఇంట్రడక్షన్ సీన్లు, ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ ఫైట్ లు ఇలా ఏ సినిమా చూసుకున్నా కూడా హీరోలకు రాజమౌళి ఇచ్చే ఎలివేషన్లు ఓ రేంజ్ లో ఉంటాయి. మరి అ లాంటి తర్వాతి సినిమాలో సాధారణంగా ఓ బోయ్ అన్ నెక్ట్ డోర్ అన్నట్లు క్యారెక్టర్లు ఉంటే ఆడియెన్స్ అంత త్వరగా తీసుకోలేరు.

అన్న టైటిలే ఒకరకంగా చెప్పాలంటే ఫ్లాప్ అని చెప్పాలి. జక్కన్న సినిమా అంటే కేవలం బజ్ తప్ప ఈ మధ్య కాలంలో ఏమీ ఉండడం లేదు అనే టాక్ వినిపిస్తుంది. స్టార్ హీరోలకి కేవలం గ్లోబల్ స్టార్ గా పేరు పొందడం ఆ రకమైన గుర్తింపు లభించడం తప్పించి వేరే ఏమీ ఉండడంలేదు. ముఖ్యంగా కథలో దమ్ముండదు. ఏదో గ్రాఫిక్స్ హైప్‌తో విపరీతమైన బిజినెస్ క్రియేట్ చేసేసి ఎవ్వరికీ అందుబాటులో లేకుండా చెయ్యడం తప్పించి వేరే ఏమీ కనబడడం లేదు. ఇకపోతే ఈయన చిత్రాల్లో నటించిన హీరోలకి గ్లోబల్ గుర్తింపు సంగతి పక్కన పెడితే ఆ తరువాత వాళ్ళకు హిట్ కొట్టడానికి మళ్లీ చాలా సమయం పడుతుంది. ఒకసారి ఆయన సినిమాలో నటించిన హీరోలకి తిరిగి హిట్ రావాలంటే కష్టమే. ఇక ప్రభాస్ 'బాహుబలి ' తరువాత 'సలార్', 'రాధేశ్యామ్' 'ఆదిపురుష్' 'సాహో' టాలీవుడ్ ప్రేక్షకులు ఆదరించలేదు. బాలీవుడ్ లో సాహోని ప్రేక్షకులు ఆదరించారు.

ఒక రకంగా చెప్పాలంటే రాజమౌళి చిత్రాల్లో నటించిన హీరోలకి 'హిట్ బ్రేక్ అని చెప్పాలి. పాపం మరి మన మహేష్ పరిస్థితి ఏమవుతుందో





వేచి చూడాలి.

### హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మ

పాన్ ఇండియా స్థాయిలో బ్లాక్ బస్టర్ అయిన 'హనుమాన్' సినిమా కూడా చిన్నగానే మొదలైంది. చిన్నబడ్జెట్‌తో మొదలై పెద్ద హిట్ కొట్టి బాక్సాఫీస్ కలెక్షన్లను కొల్లగొట్టింది. మంచి గ్రాఫిక్స్‌తో ఆకట్టుకొనే వీఎఫ్ఎక్స్‌తో ఎక్కడా కాంప్రమైజ్ అనే కనిపించకుండా ఆ సినిమాని నిర్మించారు. మరి అలాంటి దర్శకుడు ప్రశాంత్ వర్మ లాంటి వాళ్ళకి మంచి బడ్జెట్ ఇస్తే ఇంకా మంచి సినిమాలు తీసే అవకాశాముంది. అదే విధంగా 'మిరాయ్'దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఆ చిత్రం కోసం నిర్మాత **60**కోట్లు పెట్టిస్తే వరల్డ్‌వైడ్‌గా అది **150**కోట్లను సంపాదించుకుంది. అంతే రాజమౌళి లాంటి దర్శకులకు వెయ్యి కోట్లు బడ్జెట్ ఇచ్చి సినిమాలు తీసి కలెక్షన్లను కొట్టడం గొప్పకాదు. ఇలాంటి చిన్న దర్శకులను కూడా ఆదరించి వీరికి సరైన సౌకర్యాలను అందిస్తే వీరుకూడా అంత కంటే అద్భుతాలను సృష్టించగలరని నేటి తరం దర్శకులు నిరూపిస్తున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర






# ఈ వారం ఓటీటీల్లోకి 20కు పైగా కొత్త సినిమాలు, సిరీస్‌లు.. స్ట్రీమింగ్ లిస్ట్ ఇదిగో

**ఈ వారం ఓటీటీల్లో ఆసక్తికరమైన సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ఆడియెన్స్ ఎప్పటి నుంచో ఎదురుచూస్తోన్న మనోజ్ బాజ్ పేయి ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3 ఈ వారంలోనే స్ట్రీమింగ్ కు రానుంది. దీంతో పాటు.. ఈ వారం థియేటర్లలో కొత్త సినిమాల సందడి బాగానే ఉండనుంది.**

అల్లరి నరేశ్ 12ఏ రైల్వేకాలనీ, ప్రియదర్శి 'ప్రేమంటే', రాజు వెడ్స్ రాంబాయి, ఇట్లు మీ ఎదవ, పాంచ్ మినార్, ప్రేమలో రెండోసారి, కలివనం ఇలా పలు తెలుగు సినిమాలు థియేటర్లలో అడుగు పెట్టనున్నాయి. అలాగే మఫ్టీ పోలీస్,






ద ఫేస్ ఆఫ్ ద ఫేస్‌లెస్ అనే డబ్బింగ్ మూవీస్ కూడా సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీల్లోనూ దాదాపు 20కు పైగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు స్ట్రీమింగ్ కానున్నాయి. వీటిలో ప్రధానంగా చెప్పుకోవాల్సింది తమిళ హిట్ సినిమా 'బైసన్'. ధ్రువ్ విక్రమ్ నటించిన ఈ బ్లాక్ బస్టర్ మూవీ తెలుగులోనూ స్ట్రీమింగ్ కురానుంది. అలాగే కాంట్రవర్సీ చిత్రం 'ద బెంగాల్ ఫైల్స్', ది మోస్ట్ అవైటెడ్ వెబ్ సిరీస్ ఫ్యామిలీ మ్యాన్ 3 కూడా ఓటీటీల్లో సందడి చేయనున్నాయి.

**నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో..**

బ్లాక్ టూ బ్లాక్ (ఇంగ్లిష్ సినిమా) నవంబరు 17
బేబ్స్ (ఇంగ్లిష్ చిత్రం) నవంబరు 17
షాంపేన్ ప్రాబ్లమ్స్ (ఇంగ్లిష్ మూవీ) నవంబరు 19
బైసన్ (తెలుగు డబ్బింగ్ సినిమా) నవంబరు 21
హోమ్ బౌండ్ (హిందీ సినిమా) నవంబరు 21
ట్రైన్ డ్రీమ్స్ (ఇంగ్లిష్ సినిమా) నవంబరు 21
హౌమ్ బౌండ్ (హిందీ మూవీ) నవంబరు 21
డైనింగ్ విత్ ద కపూర్స్ (హిందీ రియాలిటీ షో) నవంబరు 21

**అమెజాన్ ప్రైమ్ వీడియో**

ద మైటీ నెన్ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) నవంబరు 19
ద ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3 (తెలుగు డబ్బింగ్ వెబ్ సిరీస్) నవంబరు 21

**జియో హాట్‌స్టార్**

ల్యాండ్ మ్యాన్ సీజన్ 2 (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) నవంబరు 17
నైట్ స్విమ్ (ఇంగ్లిష్ మూవీ) నవంబరు 19
ద రోజెస్ (ఇంగ్లిష్ సినిమా) నవంబరు 20
నాడు సెంటర్ (తమిళ వెబ్ సిరీస్) నవంబరు 20
జిద్దీ ఇష్క్ (హిందీ వెబ్ సిరీస్) నవంబరు 21
అజ్‌టెక్ బ్యాట్ మ్యాన్ (ఇంగ్లిష్ మూవీ) నవంబరు 23

**సన్ నెక్ట్స్**

ఉసిరు (కన్నడ సినిమా) నవంబరు 21

**జీ5**

ద బెంగాల్ ఫైల్స్ (హిందీ సినిమా) నవంబరు 21

## Ego

తెలుగు షార్ట్ ఫిల్మ్ Ego ఇప్పుడు ETV Win లో Katha Sudha సిరీస్‌లో స్ట్రీమింగ్‌లో ఉంది. Jhansi ప్రధాన పాత్రలో నటించగా, Charan Peri కూడా ముఖ్య పాత్ర పోషించారు. ఇది రివేంజ్ –కామెడీ జానర్‌లో Yohith Reddy Palavali దర్శకత్వంలో రూపొందింది.

## Nadu Center

తమిళ్ స్పోర్ట్స్ డ్రామా Nadu Center నవంబర్ 20, 2025 నుంచి Jio Hotstarలో రిలీజ్ కానుంది. Naru Narayanan దర్శకత్వంలో శశికుమార్, కలయ్యరాసన్, Asha Sharath, Delhi Ga nesh, కొత్త నటి, నటులు నటించారు. కథ ఒక ఫెయిల్ అయిన బాస్కె ట్బాల్ ప్లేయర్ చుట్టూ తిరుగుతుంది ఇది తెలుగు వెర్షన్ కూడా వచ్చే అవకాశం ఉంది.

## The Family Man Season 3

భారతదేశంలో ఫుల్ ఫేమస్ అయిన స్పై థ్రిల్లర్ సిరీస్ The Family Man మూడవ సీజన్‌తో తిరిగి వస్తోంది. Manoj Bajpayee సృకాంత్ తివారి పాత్రలో కనిపిస్తారు. Raj & DK మళ్లీ ఈ షోను లీడ్ చేస్తున్నారు. Amazon Prime Video నవంబర్ 21, 2025 నుండి హిందీ, తెలుగు, ఇతర భాషల్లో స్ట్రీమ్ అవుతుంది.

## Bison

మరి సెల్వరాజ్ దర్శకత్వంలో Bison సినిమా Dhruv Vikram, Anupama Parameswaranతో Netflixలో నవంబర్ 21, 2025 నుండి స్ట్రీమ్ అవుతుంది. ఇది రూరల్ స్పోర్ట్స్ డ్రామా సినిమా, తమిళ్, తెలుగు, హిందీ, మలయాళం, కన్నడలో విడుదల అవుతుంది.

## The Bengal Files

థియేట్రికల్ రిలీజ్ సక్సెస్ కాలేకపోయినా The Bengal Files ZEE5 లో నవంబర్ 21, 2025 నుండి చూడవచ్చు. మితున్ చక్రబర్తి, Pallavi Joshi, Darshan Kumar ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రస్తుతం తెలుగు వెర్షన్ ప్లాన్ లేదు.

## Homebound

ఇండియా ఆఫీషియల్ ఆ Oscars ఎంట్రీ Homebound Netflixలో నవంబర్ 21, 2025 నుంచి స్ట్రీమ్ అవుతుంది. Neeraj Ghaywan దర్శకత్వంలో Ishaan Khatter, Vishal Jethwa, Janhvi Kapoor ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు ఆడియో విడుదల ఉండకపోవచ్చు.

## Dining with the Kapoors:

Netflixలో Dining with the Kapoors% నవంబర్ 21, 2025 నుండి స్ట్రీమ్ అవుతుంది. ఇది రాజ్ కపూర్ 100 ఏళ్ల వారసత్వాన్ని గుర్తు చేసుకుంటూ కపూర్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక షో. Ranbir, Kare ena, Karisma, Neetu, Randhir, Saif తదితరులు పాల్గొన్నారు. తెలుగు వెర్షన్ లేదు.

## Ziddi Ishq:

జనరల్ రొమాంటిక్–థ్రిల్లర్ సిరీస్ Ziddi Ishq Jio Hotstarలో నవంబర్ 21, 2025 నుండి అందుబాటులోకి రానుంది. Aaditi Poha nkar, Parambrata Chattopadhyay ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రేమలో పోసిసివ్ నెస్, అతిగా ప్రేమించడం నేపథ్యంలో కథ సాగుతుంది. తెలుగు వెర్షన్ గురించి ఇంకా సమాచారం లేదు.



# భారీ బడ్జెట్ చిత్రాలు.. అప్ కమింగ్ కాస్ట్లీ మూవీ లిస్ట్ ఇదిగో!

బడ్జెట్.. ఇది భాషతో సంబంధం లేకుండా ఏ సినిమాకు అయిన మెయిన్ పిల్లర్. అది లేకుంటే మూవీనే లేదు. దాని చుట్టూనే అంతా తిరుగుతుంది. అయితే ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బడ్జెట్ రేంజ్ కొన్నాళ్ల క్రితం మారిపోయింది. ఒకప్పుడు తక్కువలోనే బడ్జెట్ లెక్కలు ఉండేవి. కానీ ఇప్పుడు వందల వేల కోట్ల వ్యయంతో అనేక సినిమాలు రూపొందుతున్నాయి. భారీ స్థాయిలో నిర్మించేందుకు, పెద్ద ఎత్తున ఆడియన్స్ ను ఆకట్టుకునేందుకు హై బడ్జెట్‌లు పెడుతున్నారు ఆయా చిత్రాల నిర్మాతలు. అలా ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో పలు భారీ బడ్జెట్ సినిమాలు రూపొందుతున్నాయి. త్వరలోనే ఆ కాస్ట్లీ సినిమాలు.. థియేటర్స్‌లో విడుదలవుతున్నాయి. మరి టాప్-5 అత్యంత బడ్జెట్‌తో తెరకెక్కుతున్న సినిమాల గురించి తెలుసుకుందాం. 2 భాగాలు.. రూ.4000 కోట్లు.. ఆ లిస్ట్ టాప్ ప్లేస్ రామాయణ మూవీదే. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఆ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్, నేచురల్ బ్యూటీ సాయిపల్లవి లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. నితీష్ తివారి తెరకెక్కిస్తున్నారు. ఏకంగా రూ.4000 కోట్లతో నిర్మాత నమిత్ మల్హోత్రా సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారు. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన దర్శకధీరుడు రాజమౌళి.. ఇప్పుడు వారణాసి మూవీతో బిజీగా ఉన్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా లీడ్ రోల్స్ లో గ్లోబల్ అడ్వెంచర్ డ్రామాగా సినిమాను రూపొందిస్తున్నారు. అత్యాధునిక టెక్నాలజీ, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందుతున్న ఆ మూవీ బడ్జెట్ రూ.1000 కోట్లుగా తెలుస్తోంది. కేఎల్ నారాయణ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్న ఆ సినిమా.. 2027లో థియేటర్స్‌లోకి రానుంది. అల్లు అర్జున్- అట్లీ మూవీ.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే వివిధ షెడ్యూళ్లు పూరి అయినట్లు తెలుస్తోంది. సినిమాలో నెవ్వర్ బిఫోర్ అనేలా టెక్నాలజీ యూజ్ చేస్తున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. వీఎఫ్ఎక్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని వినికిడి. అయితే మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్.. దాదాపు రూ.800 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు సమాచారం. కల్కి 2898 ఏడీ సీక్వెల్ సంగతేంటి? పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబోలో రూపొందిన కల్కి 2898 ఏడీ మూవీ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఆ సినిమాకు సీక్వెల్ కూడా తెరకెక్కనుంది. ఇప్పటికే కొన్ని సీన్స్ ఫస్ట్ పార్ట్ టైమ్‌లో మేకర్స్ చిత్రీకరించగా.. మరికొద్ది నెలల్లో రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలవ్వనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రముఖ వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మిస్తున్న కల్కి సీక్వెల్ బడ్జెట్ రూ.700 కోట్లు అని సమాచారం. బాహుబలి: ది ఎటర్నల్ వార్ పార్ట్ 1 పై నాలుగు సినిమాల తర్వాత ప్రస్తుతం రూపొందుతున్న మరో హై బడ్జెట్ మూవీ బాహుబలి: ది ఎటర్నల్ వార్ పార్ట్ 1. 3 యానిమేషన్ సినిమాగా తెరకెక్కుతున్న ఆ ప్రాజెక్టు బడ్జెట్ రూ.120 కోట్లకు పైగా ఉంటుందని ఇటీవల సమర్పకుడిగా వ్యవహరిస్తున్న రాజమౌళి వెల్లడించారు. ఇషాన్ శుక్లా దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ ఐదు హై బడ్జెట్ సినిమాలు.. ఎలా ఆకట్టుకుంటాయో.. ఎంతటి వసూళ్లను సాధిస్తాయో వేచి చూడాలి.



తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన దర్శకధీరుడు రాజమౌళి.. ఇప్పుడు వారణాసి మూవీతో బిజీగా ఉన్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా లీడ్ రోల్స్ లో గ్లోబల్ అడ్వెంచర్ డ్రామాగా సినిమాను రూపొంది స్తున్నారు. అత్యాధునిక టెక్నాలజీ, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందుతున్న ఆ మూవీ బడ్జెట్ రూ.1000 కోట్లుగా తెలుస్తోంది. కేఎల్ నారాయణ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్న ఆ సినిమా.. 2027లో థియేటర్స్‌లోకి రానుంది. అల్లు అర్జున్- అట్లీ మూవీ.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే వివిధ షెడ్యూళ్లు పూరి అయినట్లు తెలుస్తోంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025




దివి వద్య .. తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకుంటున్న యువ నటి, మోడల్. ఆమె కేవలం అందంతోనే కాదు, తన నటనతో, ఆత్మవిశ్వాసంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. దివి వద్య అందే గుర్తు పట్టని వారందరు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన దివి ఆ తర్వాత నటిగా ఎంట్రీ ఇచ్చింది. దివి సినీ రంగ ప్రవేశం 2019లో వచ్చిన సూపర్ స్టార్ మహేష్ బాబు చిత్రం 'మహర్షి'తో జరిగింది. ఈ సినిమాలో ఆమె చిన్న పాత్రలో కనిపించినా, తన నటనతో, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆ తర్వాత 'ఏబ ఎక్స్‌ప్రెస్' వంటి చిత్రాల్లో నటించారు. బిగ్‌బాస్ రియాల్టీ షోతో ఫుల్ పాపులారిటీని సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. ముందు కొన్ని సినిమాల్లో నటించినా రాని గుర్తింపు బిగ్‌బాస్ ఒక్క షోతో వచ్చింది. మహేష్ బాబు మహర్షి, చిరంజీవి గాడ్ ఫాదర్ వంటి సినిమాల్లో నటించింది. మంచి హైట్ ,ఫిజిక్ దివి సొంతం. హీరోయిన్ మెటీరియల్ అయినప్పటికీ పెద్దగా అవకాశాలు రావడం లేదు. బిగ్ బాస్ ఇచ్చిన పాపులారిటీతో దివి కొన్ని వీడియో సాంగ్స్, వెబ్ సిరీస్‌లో నటించింది.  బిగ్ బాస్ నుండి బయటకు వచ్చిన తర్వాత దివికి సినిమా, వెబ్ సిరీస్ అవకాశాలు వెల్లువెత్తాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' సినిమాలో ఆమె ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించారు. అలాగే, అల్లుఅర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పుష్ప 2: ది రూల్'లో కూడా ఆమె ఒక పాత్రలో నటిస్తున్నారు. దివి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'లంబసింగి' కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాతో పాటు పలు మ్యూజిక్ వీడియోలు, వెబ్ సిరీస్‌లలో కూడా నటించి తనని తాను నిరూపించుకుంటున్నారు. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో దివి ఎప్పుడు యాక్టివ్‌గా ఉంటుంది. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.3 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు. సినిమా విశేషాలతో, వ్యక్తిగత విషయాలను కూడా అభిమానులతో పంచుకుంటుంది ఈ హ్యాట్ బ్యూటీ. సోషల్ మీడియాలో అమ్మడును ఫాలో అయ్యే వారి సంఖ్య కూడా అధికంగా ఉంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోలను అభిమానుల కోసం షేర్ చేస్తుంటుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025





# బర్త్ డే స్పెషల్

పిడికెడు సినిమాలు తీసినా, గంపెడు పేరు సంపాదించారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ నాటి క్రేజీ డైరెక్టర్స్‌లో అనిల్ తనదైన బాణీ పలికిస్తూ సాగుతున్నారు. నవ్వించి, కవ్వించడంలో అందెవేసిన చేయి అనిపించుకున్నారు అనిల్. వినోదం కోరుకొనే వారికి నూటికి నూరుపాళ్లు సంతృప్తిని కలిగించడమే ధ్యేయంగా సాగుతున్నారాయన. ప్రేక్షకుడు కొన్న టిక్కెట్ కు సరిపడా సంతోషాన్ని అందించి మరీ పంపించడం అలవాటుగా చేసుకున్నారు. అనిల్ సినిమాలను చూసినవారెవరైనా ఆ మాటే అంటారు.



అనిల్ రావిపూడి 1982 నవంబర్ 23న జన్మించారు. ప్రకాశం జిల్లా యద్దనపూడి మండలం చిలుకూరి వారిపాలెం వారి స్వస్థలం. తండ్రి బ్రహ్మయ్య ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేసేవారు. తల్లి అనంతలక్ష్మి గృహిణి. ఓ అక్క- ఇదే అనిల్ కుటుంబం. ఒకడే కొడుకు కావడం వల్ల అతని అభిలాషకు కన్నవారు అడ్డు చెప్పలేదు. చిన్నప్పటి నుంచీ సినిమాలు చూస్తూ, వాటిలోని అంశాలను చర్చిస్తూ ఎంజాయ్ చేశారు. సింగీతం శ్రీనివాసరావు, బాపు, జంధ్యాల సినిమాలంటే అభిమానం. ఇక మాస్ లో కె.రాఘవేంద్రరావు, బి.గోపాల్, ఎ.కోదండరామిరెడ్డి చిత్రాలనూ మహా ఇష్టపడేవారు. డైలాగ్స్ దంచి కొట్టడంలో దాసరి నారాయణరావునూ మరచిపోరు. ఇలా పలు చిత్రాలు చూస్తూ సాగిన అనిల్ రావిపూడి బి.టెక్., పూర్తి కాగానే తన సమీప బంధువైన దర్శకుడు పి.అరుణ్ ప్రసాద్ చెంత చేరిపోయారు. తన కలం బలంతో తొలుత మాటలు పలికిస్తూ సాగారు. శంఖం, మిస్టర్ పర్ ఫెక్ట్, కందిరీగ, దరువు, మసాల, ఆగడు వంటి చిత్రాలకు రచనలో పాలు పంచుకున్నారు. ఓ వైపు మాటలు రాసేస్తున్నా, మరోవైపు తన ఆలోచనలతో దర్శకత్వం వైపు అడుగులు వేయడం ఆపలేదు. సొంతగా కథ తయారు చేసుకొని, కొత్తవారిని ప్రోత్సహిస్తోన్న నందమూరి కళ్యాణ్ రామ్ ను కలిశారు అనిల్. ఈయన చెప్పిన కథ ఆయనకు భలేగా నచ్చడంతో అవకాశం ఇచ్చేశారు. తత్ఫలితంగా పటాస్ తెరకెక్కింది. తొలి చిత్రంతోనే అనిల్ కు విజయం దక్కింది.

అనిల్ లోని వినోదం పంచే తీరు ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాగా నచ్చింది. వరుసగా అనిల్ తో సుప్రీమ్, రాజా ది గ్రేట్ చిత్రాలు తెరకెక్కించారు దిల్ రాజు. ఆ సమయంలో సదరు చిత్రాల హీరోలకు సరైన సక్సెస్ ఎంతో అవసరం. అది అనిల్ రావిపూడి సినిమాల ద్వారా దక్కింది. దాంతో అనిల్ పేరు చిత్రసీమలో మారుమోగింది. మధ్యలో బాలకృష్ణ హీరోగా ఓ సినిమా రూపొందించే ప్రయత్నం చేశారు. ఆ తరువాత వెంకటేశ్, వరుణ్ తేజ్ కథానాయకులుగా అనిల్ రూపొందించిన ఎఫ్-2 కూడా జనానికి చక్కిలిగింతలు పెట్టింది. ఆ తరువాత మహేశ్ బాబు లాంటి టాప్ హీరోతో సినిమా తీసే చాన్స్ కొట్టేశారు అనిల్. మహేశ్ తో అనిల్ రూపొందించిన సరిలేరు నీకెవ్వరు 2020 సంక్రాంతికి సందడిచేసింది. దర్శకుడయిన తరువాత కూడా అనిల్ పండగ చేస్కో, గాలి సంపత్ వంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే సమకూర్చడం విశేషం. తన ఎఫ్-2కు సీక్వెల్ గా అనిల్ రావిపూడి ఎఫ్-3 రూపొందించారు. రాబోయే ఫిబ్రవరి 25న ఆ చిత్రం జనం ముందుకు రానుంది. ఆ సినిమా తరువాత అనిల్ దర్శకత్వంలో ఏ సినిమా తెరకెక్కనుందో ఇంకా తెలియదు కానీ, ఓ స్టార్ హీరోతో సినిమా ఉంటుందని వినిపిస్తోంది.



తాను మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన వాడిని కాబట్టి, సగటు ప్రేక్షకుల అభిరుచి బాగా తెలుసునని, అనేకమంది జనం కోరుకొనేది వినోదమే కాబట్టి, దానిని తన సినిమాల్లో తప్పకుండా చొప్పిస్తానని అంటారు అనిల్. కన్నవారికి ఓ మంచి భవంతి కట్టి ఇచ్చి వారి కళ్ళలో ఆనందం చూశానని, అదే అన్నిటికంటే తాను అందుకున్న పెద్ద అవార్డు అని అనిల్ భావిస్తారు. మునుముందు అనిల్ రావిపూడి తన చిత్రాలతో ఏ తీరున అలరిస్తారో చూడాలి.

# క్రైమ్ థ్రిల్లర్‌కు సరిపోయే కంటెంట్.. ఐబొమ్మ రవిపై సినిమా తీస్తారా?

'ఐబొమ్మ' రవి అరెస్ట్.. ఈ పేరు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో హాట్ టాపిక్. కొన్నేళ్లుగా ఇండస్ట్రీకి, ఓటీటీ లకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ఒకే ఒక్కడు చివరికి పోలీసులకు దొరికాడు. అయితే, ఈ అరెస్ట్ వెనుక ఉన్న డ్రామా, ట్విస్టులు, సైబర్ నేరాల చిట్టా చూస్తుంటే, ఇది ఏ సైబర్ క్రైమ్ థ్రిల్లర్ సినిమా స్క్రిప్ట్‌కూ తీసిపోదనిపిస్తోంది. వందల కోట్ల సంపాదన, టెక్నాలజీతో మాయ, చివరికి ఊహించని దారిలో అరెస్ట్.. ఇవన్నీ చూసి, ఈ కథను ఎవరు ముందు సినిమాగా ప్రకటిస్తారా అని సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.






IBOMMA RAVI ఒక సినిమాకు కావాల్సిన ఫస్ట్ ఎలి మెంట్.. ఒక బలమైన 'విలన్' లేదా 'యాంటీ హీరో'. రవి పాత్రకు ఆ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. రాజమౌళి సైతం ప్రెస్ మీట్లో ఇది సినిమా తరహాలో ఉందని ఎలివేషన్ ఇచ్చారు. దమ్ముంటే పోలీసులు పట్టుకోవాలని అప్పట్లో రవి ఛాలెంజ్ విసరడం.. ఆ తరువాత అంతే చాలెంజ్ తో పోలీసులు కూడా హీరోల తరహాలో పట్టుకోవడం మరో హైలెట్. పోలీసుల లెక్క ప్రకారమే ఇతను "మాస్టర్ మైండ్". బీఎస్సీ కంప్యూటర్స్ చదివినా, టెక్నాలజీలో మాత్రం దిట్ట. ఓటీటీల డీఆర్ఎమ్ టెక్నాలజీని హ్యాక్ చేయడం, 'మూవీరూల్జ్' నుంచి కంటెంట్ తీసుకుని హెచ్‌డీగా మార్చడం, ఏకంగా 65 మిర్రర్ సైట్లను రన్ చేస్తూ పోలీసులకే సవాల్ విసిరాడు. 'దుప్పటి' కోసం వేడుకోలు ఈ కథలో డ్రామా చిన్నదేం కాదు. పోలీసులు చెప్పినట్లే, రవి దాదాపు 20 కోట్లు సంపాదించాడు. ఈ దబ్బుతో 2022లోనే 80 లక్షలు పెట్టి కరేబియన్ పౌరసత్వం కొన్నాడు. అక్కడే విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. అంతేకాదు, నాని 'హిట్ 3' సినిమాను థియేటర్ రిలీజ్‌కు 18 గంటల ముందే ఒరిజినల్ క్వాలిటీతో లీక్ చేసి, ప్రొడక్షన్ హౌస్‌లనే షేక్ చేశాడు. ఇది సినిమాకు కావాల్సిన పర్ఫెక్ట్ 'కాన్ఫ్లిక్ట్ పాయింట్'. ఇంత తెలివైనోడు, ఫ్రాన్స్, కరేబియన్ దీవుల్లో తిరుగుతున్నవాడు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఎలా దొరికాడు?

ఇక్కడే అసలుసిసలైన 'సినిమాటిక్ ట్విస్ట్' ఉంది. పోలీసుల వెర్షన్ ప్రకారం, పక్కా టెక్నికల్ ఆధారాలతో, నెలల తరబడి ఇన్వెస్టిగేట్ చేసి పట్టుకున్నామన్నారు. కానీ, బయట వినిపిస్తున్న మరో కథ ప్రకారం, రవిని పట్టుకుంది పోలీసులు కాదు, అతని భార్యేనట. విడాకుల గొడవల కారణంగా భార్యే అతన్ని ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ రప్పించి, పోలీసులకు సమాచారం ఇచ్చిందని బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలకు రవి తండ్రి మాటలు కూడా బలం చేకూరుస్తున్నాయి. తన కొడుకుతో 15 ఏళ్లుగా మాటల్లేవని, కోడలు ఫోన్ చేసి గొడవల గురించి చెప్పినా తను జోక్యం చేసుకో లేదని, వాడు చేసింది "పనికిమాలిన పని" అని తండ్రే అనడం ఈ కథలో ఎమోషనల్ డ్రామాను పీక్స్‌కు తీసుకెళ్తుంది. ఒక జీనియస్, టెక్నాలజీని తప్పుగా వాడటం, ఇండస్ట్రీని వణికించడం, పోలీసులకు సవాల్ విసరడం, చివరికి ఒక ఫ్యామిలీ డ్రామాతో దొరికిపోవడం.. ఒక క్రైమ్ స్టోరీకి ఇంతకంటే ఏం కావాలి? అందుకే నెటిజన్లు "ఆర్జీవీ బిజీగా ఉన్నాడు, లేకపోతే ఈపాటికి టైటిల్ అనౌన్స్ చేసేవాడు" అని కామెంట్ చేస్తున్నారు. నిజంగానే, ఈ స్టోరీ లైన్ రామ్ గోపాల్ వర్మ స్టైల్‌కు కరెక్ట్‌గా సూట్ అవుతుంది. కారణాలు ఏవైతేనేం, ప్రస్తుతం రవి చంచల్‌గూడ జైలులో ఉన్నాడు. పోలీసులు ఇప్పుడు ఈడీ, సీబీఐకి కూడా లేఖలు రాయడానికి సిద్ధమవుతున్నారు. ఈ కేసులో ఇంకా ఎన్నో అంతర్జాతీయ లింకులు బయటపడే అవకాశం ఉంది. ఏది ఏమైనా, 'ఐబొమ్మ' కథ మాత్రం భవిష్యత్తులో ఒక సినిమాగా వస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు. అంతకుమించిన ట్విస్టులు ఈ రియల్ లైఫ్ స్టోరీలో ఉన్నాయి.

బీఎస్సీ కంప్యూటర్స్ చదివినా, టెక్నాలజీలో మాత్రం దిట్ట. ఓటీటీల డీఆర్ఎమ్ టెక్నాలజీని హ్యాక్ చేయడం, 'మూవీరూల్జ్' నుంచి కంటెంట్ తీసుకుని హెచ్‌డీగా మార్చడం, ఏకంగా 65 మిర్రర్ సైట్లను రన్ చేస్తూ పోలీసులకే సవాల్ విసిరాడు. 'దుప్పటి' కోసం వేడుకోలు ఈ కథలో డ్రామా చిన్నదేం కాదు. పోలీసులు చెప్పినట్లే, రవి దాదాపు 20 కోట్లు సంపాదించాడు. ఈ దబ్బుతో 2022లోనే 80 లక్షలు పెట్టి కరేబియన్ పౌరసత్వం కొన్నాడు.



రంగబలి సినిమాతో 2023లో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన భామ యుక్తి తరేజా. ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ పోటీలో గెలుపొందిన ఈ హర్యానా భామ. 2019లో ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్‌లో సెమీఫైనల్ వరకు వెళ్లింది. ఇమ్రాన్ హష్మీతో కలిసి "లుట్ గయే" వంటి మ్యూజిక్ వీడియోలలో కనిపించింది. 2023లో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ నాగ శౌర్యతో "రంగబలి" సినిమాలో నటించింది. పవన్ బాసం శెట్టి నిర్మించిన ఈ సినిమాలో షైన్ టామ్ చాకో, మురళి శర్మ తదితరులు నటించారు. 2024లో, ఆమె హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం "మార్కో"లో కనిపించింది, ఇందులో ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే యుక్తి.. ఇన్ స్టాలో తన ఫొటోలను పోస్ట్ చేసింది. సహజంగానే ఫ్యాషన్ పట్ల మక్కువ ఉన్న యుక్తి అభిమానులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఇందులో భాగంగా ఆమె పోస్ట్ చేసిన ఫొటోలు అభిమానులను ఆకర్షిస్తున్నాయి.

'ఆహా' ఓటీటీ కోసం ఓ సినిమాను ప్రచారం చేసినట్లే ప్రచారం చేస్తోంది టీమ్. గతంలో కొన్ని సందర్భాల్లో ఈ మాట మనం అనుకున్నాం. అలాగే ఇటీవల 'అర్జున్ లీల' అంటూ ఓ స్పెషల్ వీడియో యాడ్‌ను కూడా షూట్ చేశారు. దానిని పెద్ద వెబ్ సిరీస్‌లాగా, ప్రాజెక్ట్‌లాగా ప్రచారం చేశారు కూడా. ఆ విషయం ఇప్పుడు ఎందుకు అనేగా మీ డౌట్. ఉందీ కారణం ఉంది. అదే.. అలాంటి యాడ్ కోసం మరో హీరోయిన్ రెడీ అయిపోయిందా అని డౌట్. ఇదేం లెక్క. ఇలా కూడా ఉంటుందా అనొచ్చు. గతంలో జరిగింది కాబట్టి అంటున్నాం.

కేతిక శర్మ గుర్తుందా? 'రొమాంటిక్' సినిమా తర్వాత ఆమె చేసిన తెలుగు ప్రాజెక్ట్ అంటే 'రంగ రంగ వైభవంగా' అని చెప్పొచ్చు. అయితే ఆమె మధ్యలో ఓ యాడ్ చేసింది. అదే 'ఆహా' ఓటీటీ యాడ్. అల్లు అర్జున్‌తో ఓ బాయ్ ఫ్రెండ్, గాళ్ ఫ్రెండ్ యాడ్ చేసింది. గుర్తొచ్చిందా? ఆ సమయంలో ఆమెకు అల్లు అర్జున్ అంటే చాలా ఇష్టమని కూడా చెప్పింది. ఇప్పుడు అలాంటి మాటే ఓ యంగ్ హీరోయిన్ చెప్పింద. దీంతో 'ఆహా' కోసం మరో యాడ్ చేయడానికి హీరోయిన్ రెడీ అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

ఈ సారి ఆ కామెంట్స్ చేసింది 'రంగబలి' ఫేమ్ యుక్తి తరేజా. 'రంగబలి' సినిమాలో నాగశౌర్యకి జోడీగా నటించింది. పవన్ బాసంశెట్టి దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మించిన చిత్రమిది. ఈ నెల 7న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా యుక్తి తరేజా మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు కామెంట్స్ చేసింది. తనది హర్యానా అయినప్పటికీ.. దిల్లీ విశ్వవిద్యాలయంలో కామర్స్‌లో డిగ్రీ చదివానని చెప్పింది.

దిల్లీ విశ్వవిద్యాలయంలో చేరాక తన జీవితం మలుపు తిరిగిందని చెప్పింది. డ్యాన్స్ పోటీలు, ప్రదర్శనల్లో చేయడం, ఆ తర్వాత మోడలింగ్‌లోకి అడుగుపెట్టడం జరిగిపోయాయి అని చెప్పింది. హర్యానాలో ఉన్నప్పుడే తెలుగు సినిమాలు చూసేదానినని యుక్తి తరేజా చెప్పింద. తెలుగులో ఇష్టమైన హీరో అల్లు అర్జున్ అని, అలాగే అతనితో కలసి డాన్స్ చేయాలని ఉందని చెప్పుకొచ్చింది.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025


సంజన ఆనంద్ ఒక భారతీయ చలనచిత్ర నటి, ఆమె కన్నడ చిత్ర పరిశ్రమలో ప్రధానంగా పనిచేసింది. సంజన అద్దురి లవర్, కుష్క వంటి ప్రముఖ సినిమాల్లో పనిచేసింది. సంజన గతంలో థియేటర్లలోకి వచ్చిన చిత్రం 2021లో అధురి లవర్. ఈ మధ్య కాలంలో తెలుగు తెరకి చాలామంది కొత్త కథానాయికలు పరిచయమయ్యారు. ఆ జాబితాలో మనకి సంజన ఆనంద్ పేరు కూడా కనిపిస్తుంది. 'నేను మీకు బాగా కావాల్సినవాడిని' సినిమాతో ఆమె తెలుగు తెరకి పరిచయమైంది. ఈ సినిమాలో తేజు పాత్రను పోషించిన సంజన వరుస ఇంటర్వ్యూలతో బిజీగానే ఉంది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025 11



తెలుగులో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ కంటెంట్ ప్రాధాన్యత చిత్రాల్లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రుహానీ శర్మ ఒక్క ఫోటో పెట్టిందంటే చాలు నెట్టింట లైక్స్ వర్షంలా కురుస్తుంటాయి. మోడ్రన్ డ్రెస్ అయినా.. సంప్రదాయ లుక్ అయినా సరే అభిమానులను కట్టిపడేయం ఈ బ్యూటీకే సాధ్యం అన్నట్లుగా ఉంటుంది. చిలసౌ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రుహానీ శర్మ. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది ఈ సిమ్లా సుందరి. ఆ తర్వాత తెలుగులో అందం, అభినయంతో నటనకు ఆస్కారమున్న చిత్రాల్లో నటించింది. తెలుగులో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ కంటెంట్ ప్రాధాన్యత చిత్రాల్లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రుహానీ శర్మ ఒక్క ఫోటో పెట్టిందంటే చాలు నెట్టింట లైక్స్ వర్షంలా కురుస్తుంటాయి. మోడ్రన్ డ్రెస్ అయినా.. సంప్రదాయ లుక్ అయినా సరే అభిమానులను కట్టిపడేయం ఈ బ్యూటీకే సాధ్యం అన్నట్లుగా ఉంటుంది. తాజాగా రుహానీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. మోడ్రన్ డ్రస్సులో ఈ బ్యూటీ ఫోటోలు పిచ్చెకిస్తున్నాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025


# వీణా అవార్డ్స్-2025 పరిషత్ నాటక-నాటిక పోటీలు

తెనాలి ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా తెనాలిలో కళలకాణాచి-తెనాలి, ఆర్ ఎస్ ఆర్ గ్రీన్ వే ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వాహణ లో జాతీయస్థాయి పంచమ పద్య నాటక, సాంఘిక నాటక, నాటిక పోటీలు, పంచమ జాతీయస్థాయి వీణా అవార్డ్స్-2025 పద్యనాటకం, సాంఘిక నాటిక, నాటక పోటీలు ఘనంగా జరిగాయి. కళలకాణాచి అధ్యక్షుడు డాక్టర్ సాయిమాధవ్ బుర్రా ఆధ్వర్యంలో తెనాలి కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రం సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు పద్య నాటకాలు 9, సాంఘిక నాటకాలు 5, సాంఘిక



నాటికలు 7 మొత్తం 21 ప్రదర్శించి కనువిందు చేశారు. ప్రదర్శించిన అన్ని నాటక, నాటికలను విపంచి పేరుతో పుస్తకాన్ని ముద్రించి ఇదే వేదికపై ఆవిష్కరించారు. తెనాలికి చెందిన ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షేక్ అబ్దుల్ హకీం జాని ఈ 21 ప్రదర్శనలను తన కెమెరాతో ఫోటోలు తీసి కళాకారులందరికీ ఉచితంగా అందించడం ఈ కార్యక్రమంలో విశేషం.

## వీణా అవార్డ్స్ -2025 కోసం పోటీ పడిన నాటక-నాటికలు

ప్రతిరోజు ఉదయం 10గంటలకు గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు పద్యనాటకాలు, 5 గంటల నుండి 9 గంటల వరకు సాంఘిక నాటక, నాటిక ప్రదర్శించారు. 2025 సెప్టెంబర్ 27 శనివారం ఉదయం 10 గంటలకు టి.జి.వి. కల్చరల్ అకాడమీలి కర్నూల్ వారి శ్రీ వెంకటేశ్వర మహత్యం, 2గంటలకు పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు లలిత కళా పరిషత్ అనంతపురం వారి కాలభైరవ సంహారం నాటకం, 5 గం.లకు పరిషత్ ప్రారంభ సభ ఏ ఆర్ కృష్ణ రంగస్థలం పురస్కార ప్రధానం, 7.15 ని.లకు వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వెలగలేరు వారి నల్లతాచు నీడలో సాంఘిక నాటకం ప్రదర్శించారు. 28 ఆదివారం చందాల కేశవదాసు కళా పరిషత్ మధిర వారి కస్తూరి తిలకం, మిర్యాలగూడ సాంస్కృతిక సమాఖ్య మిర్యాలగూడ వారి బ్రహ్మరథం, కళాంజలి హైదరాబాద్ వారి లియాగం, హర్ష క్రియేషన్స్ విజయవాడ వారి భువి కోరని భ్రమణం నాటకాలను ప్రదర్శించారు. 29 తేదీ సోమవారం శ్రీ కళా ప్రకాశంలి ఒంగోలు వారి పుత్రాధిచ్ఛేత్, కుమార రామ భీమేశ్వర నాట్యమండలి కాకినాడ వారి అయోధ్య రామయ్య, దృశ్య వేదిక సాంస్కృతిక సేవా సంస్థ విజయవాడవారి ఇది ప్రమాదానికి సంకేతం, రఘురామకళ మిత్ర మండలిలి బళ్లారి వారి నేటి కబంధహస్తం ప్రదర్శించగా, 30 వ తేదీ మంగళవారం అక్కినేని సాంస్కృతిక సమాజం విజయనగరం వారి మోహినీ భస్మాసుర, టీజీవి కళాక్షేత్రం కర్నూలు వారి జగదేక సుందరి సామా, మానవతలి యడ్లపాడు వారి అంతా మంచివారే..కానీ, అభ్యుదయ ఆర్ట్స్ విజయవాడ వారి క్రతువు నాటక, నాటికలు ప్రదర్శిచారు. అక్టోబర్ 1వ తేదీ బుధవారం ఉదయం శ్రీ శ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం వారి ఆదికవి నన్నయభట్టు, జయ కళానికేతన్‌లి విశాఖపట్నం వారి సిరికేళి సద్గురు కళానిలయం గుంటూరు వారి నాన్న, వేదగంగోత్రి వరప్రసాద్ రంగస్థల నిర్వాహణ పురస్కారం,అనంతరం పరమాత్ముని క్రియేషన్స్ భాగ్యనగరం హైదరాబాద్ వారి ఎక్కడో ఏదో సాంఘిక నాటిక, కళానికేతన్ వీరన్నపాలెం వారి దీపం కింద చీకటి సాంఘిక నాటిక ప్రదర్శిచారు. 2 వ తేదీ గురువారం సాయంత్రం 5గంటలకు విజయవాడ సాంస్కృతిక సమితి విజయవాడ వారి మమ్మల్ని బ్రతకనివ్వండి సాంఘిక నాటికను ప్రదర్శించారు.

పద్య నాటకంలో ఉత్తమ ప్రదర్శనకు ప్రథమ బహుమతి లక్ష రూపాయలు, బంగారు వీణ, ద్వితీయ బహుమతి రూ. 75 వేల, వెండి వీణ, తృతీయ బహుమతి రూ. 50 వేలు కాంస్య వీణ బహూకరిచారు. సాంఘిక నాటకాలకు ప్రథమ బహుమతి రూ. 60 వేలు, బంగారు వీణ, ద్వితీయ బహుమతి రూ. 50 వేలు, వెండి వీణ, తృతీయ బహుమతి రూ. 40 వేలు, కాంస్య వీణ బహూకరించారు. సాంఘిక నాటికలకు ప్రథమ బహూమతి రూ. 50 వేలు, బంగారు వీణ, ద్వితీయ బహుమతి రూ. 40 వేలు, వెండి వీణ, తృతీయ బహూమతి రూ.30 వేలు, కాంస్య వీణ బహూకరించారు. ఇవి కాక ప్రదర్శనా పారితోషికం పద్యనాటకానికి రూ. 50 వేలు, సాంఘిక నాటకానికి రూ. 40 వేలు, సాంఘిక నాటిక రూ. 30 వేలు ప్రదర్శనా పారితోషికం ఇచ్చారు. ఇంకా రచయిత పారితోషికాలు, వ్యక్తిగత బహుమతులకు నగదు పారితోషికాలు కూడా అందిచడం విశేషం.

## పురస్కారాల ప్రదానం

ఈ కార్యక్రమాల్లో భాగంగా మూడు పురస్కారాలను ప్రకటించారు. ఏఆర్ కృష్ణ జాతీయ రంగస్థల పురస్కారం, బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కారం, 2025లో ప్రవేశపెట్టిన వేదగంగోత్రి వరప్రసాద్ జాతీయ రంగస్థల నిర్వాహక పురస్కారాల ప్రదానోత్సవం కూడా జరిగింది. ఈ ఏడాది ఏఆర్ కృష్ణ జాతీయ రంగస్థల పురస్కారాన్ని రూ. 12,116/- నగదుతో గుంటూరుకు చెందిన సంస్కృతి సంస్థ అధినేత సత్రాజు బాలచంద్రకు ఇచ్చారు. అయితే బాలచంద్ర అనారోగ్య కారణంగా ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోవడంతో ఆయనను కలిసి అందిస్తామని నిర్మాహకులు ప్రకటించారు. బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కారాన్ని రూ. 25,000/- నగదుతో గుంటూరుకు చెందిన

ఉప్పలపాటి సైదులుకు ప్రదానం చేయగా, వేదగంగోత్రి వరప్రసాద్ జాతీయ రంగస్థల నిర్వాహక పురస్కారాన్ని రూ. 11,116/- నగదుతో సత్తెనపల్లికి చెందిన నూతలపాటి సాంబయ్యకు ఇదే వేదికపై ప్రదానం చేశారు.

## బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కార ప్రదాన సభ

స్థానం నరసింహారావు తరువాత స్త్రీ పాత్రలు ధరించి ప్రేక్షకుల హృదయాలలో సుస్థిరస్థానం పొందిన బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి పద్మశ్రీ పురస్కారానికి కూడా నోచుకోలేదని, నిజానికి ఆయన పద్మభూషణ్ పురస్కారానికి అర్హుడని అజో-విభో ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ అన్నారు. కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రం గురువారం జరిగిన కళలకాణాచి-తెనాలి, ఆర్ ఎస్ ఆర్ గ్రీన్ వే ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వాహణలో జరిగిన బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ రంగస్థల పురస్కార ప్రదాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రముఖ పౌరాణిక రంగస్థల నటుడు ఉప్పలపాడు సైదులుకు పురస్కారాన్ని అందించి అనంతరం జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ప్రముఖ నాటక విశ్లేషకులు డాక్టర్ కందిమళ్ళ సాంబశివ రావు అధ్యక్షత వహించారు. ఆచార్య అప్పాజ్యోస్యుల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పౌరాణిక పద్యనాటక పోటీలు నిర్వహించడం ఖర్చుతో కూడుకున్న పని అన్నారు. పౌరాణిక నాటకాల్లో నటించే అన్ని పాత్రలూ పద్యాలు పాడనవసరం లేదని, ఇద్దరూ లేదా ముగ్గురు పద్యాలు పాడి మిగిలిన పాత్రలన్నీ స్పష్టంగా సంభాషణలు చెబితేచాలని అన్నారు. కళలకాణాచి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ నాటకరంగాన్ని నా అమ్మగా భావించడం వల్లనే ఇంతభారీస్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అన్నారు. తెనాలికి చెందిన ప్రవాస భారతీయుడు, ప్రముఖ మానసిక వైద్యనిపుణుడు, కళలకాణాచి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, హైదరాబాద్‌కు చెందిన ఆర్.ఎస్.ఆర్ గ్రూప్స్ ఛైర్మన్ ఆర్. శ్రీకాంత్‌రెడ్డి వంటి అనేకమంది మహానుభావులు ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రోత్సహించడం వల్లనే ఈ కార్యక్రమాలను విజయవంతంగా నడపగలుగుతున్నాము. సహాయసహకారాలు అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని డాక్టర్ సాయిమాధవ్ బుర్రా అన్నారు.

తరువాయి భాగం 13 వ పేజీలో



నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం



**(12వ పేజీ తరువాయి)** ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ మాజీ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ ఈ జీవితమే ఒక నాటకరంగం, అందులో మనమంతా పాత్రధారులం అన్నారు. కార్యక్రమంలో పురస్కార గ్రహీత ఉప్పలపాడు సైదులు, హైదరాబాద్ కు చెందిన ఆర్.ఎస్.ఆర్. గ్రూప్ ఛైర్మన్ ఆర్. శ్రీకాంత్‌రెడ్డి, వి.జి.కె. అండ్ వి.వి.కె. ఫౌండేషన్‌కు చెందిన తుమ్మల కిషోర్, వాసిరెడ్డి బన్‌బాబు, బుర్రా జయలక్ష్మి, గోపరాజు విజయ్, చెరుకుమల్లి సింగారావు తదితరులు ప్రసంగించారు. తొలుత పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేమూరి విజయభాస్కర్, గోపరాజు విజయ్, షేక్ అబ్దుల్ హకీం జాని, బుర్రా నరసింహ, కనపర్తి మధుకర్, వెలగా సుభాస్‌చంద్రబోస్, అలపర్తి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## నూతలపాటి సాంబయ్యకు జాతీయ రంగస్థల నిర్వాహక పురస్కార ప్రదాన సభ

వీణా అవార్డ్స్-2025 పోటీల్లో భాగంగా అయిదోరోజు జరిగిన కార్యక్రమంలో వేదగంగోత్రి వరప్రసాద్ జాతీయ రంగస్థల నిర్వాహక పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ పల్నాడుజిల్లా సత్తెనపల్లికి చెందిన ప్రగతి కళామండలి రథసారథి, ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు నూతనపాటి సాంబయ్యకు ప్రదానం చేశారు. ఈ సభకు పొన్నూరు కళాపరిషత్ నిర్వాహకుడు ఎస్. ఆంజనేయులు నాయుడు అధ్యక్షత వహించారు. కళలకాణాచి వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ మాటల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి పురస్కారాన్ని అందించారు. కార్యక్రమంలో వేదగంగోత్రి ఫౌండేషన్, విజయవాడ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రవితేజ, ప్రముఖ నాటకరంగ విశ్లేషకుడు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ నాటక పరిషత్‌ల సమాఖ్య అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు, కళలకాణాచి గౌరవ సలహాదారుడు, సినీ నటుడు వేమూరి విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి, సినీ నటుడు గోపరాజు విజయ్, ఉపాధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, ప్రింట్‌మీడియా ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్ హకీం జాని తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారాలు అందుకున్నవారు

సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రం ఘనంగా జరిగాయి. మూడు విభాగాలలో జరిగిన ఈ పోటీలలో పద్య నాటకాలు 9, సాంఘిక నాటకాలు 5, సాంఘిక నాటికలు 7 మొత్తం 21 ప్రదర్శనలు జరిగాయి. గురువారం రాత్రి జరిగిన ముగింపు సభలో విజేతలకు బహుమతులు అందించారు. పద్య నాటకంలో ఉత్తమ ప్రదర్శనకు ప్రథమ బహుమతి లక్ష రూపాయలు, బంగారు వీణ, ద్వితీయ బహుమతి రూ. 75 వేల, వెండి వీణ, తృతీయ బహుమతి రూ. 50 వేలు కాంస్య వీణ బహూకరించారు. సాంఘిక నాటకాలకు ప్రథమ బహుమతి రూ. 60 వేలు, బంగారు వీణ, ద్వితీయ బహుమతి రూ. 50 వేలు, వెండి వీణ బహూకరించారు. సాంఘిక నాటికలకు ప్రథమ బహూమతి రూ. 50 వేలు, బంగారు వీణ, ద్వితీయ బహుమతి రూ. 40 వేలు, వెండి వీణ, తృతీయ బహూమతి రూ.30 వేలు, కాంస్య వీణ బహూకరించారు. కాగా పద్య నాటక విభాగంలో శారదా ప్రసన్న రచించగా ఈపు విజయ్‌కుమార్ దర్శకత్వం వహించిన విజయనగరం వారి శ్రీశ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి ఆదికవి నన్నయభట్టు నాటకం. ఉత్తమ ప్రదర్శనగా ఎంపికకాగా, శ్రీనివాసరావు పోలుదాసు రచించి దర్శకత్వం వహించిన వెలగలేరుకు చెందిన వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వారి నల్లతాచు నీడలో ఉత్తమ ప్రదర్శనగా ఎంపిక అయ్యింది. సాంఘిక నాటిక విభాగంలో సుఖమంచి కోటేశ్వరరావు రచించి దర్శకత్వం వహించిన విజయవాడ వారి విజయవాడ సాంస్కృతిక సమితికి చెందిన మమ్మల్నీ బ్రతకనివ్వండి ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. కాగా ఈ నాటకాలను తిలకించిన తెనాలికి చెందిన ప్రముఖ సాహితీవేత్త ముత్తేవి రవీంద్రనాథ్ తనకు నచ్చిన అయిదుగురు నటులను ఎంపికచేసి ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున మొత్తం రూ. 25 వేల నగదును బహూకరించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ సాయిమాధవ్ బుర్రా, ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, నన్నపనేని రాజకు మారి, ఆర్. శ్రీకాంత్‌రెడ్డి, తుమ్మల కిషోర్, వాసిరెడ్డి బన్‌బాబు, కందిమళ్ల సాంబశివరావు, బుర్రా జయలక్ష్మి, గోపరాజు విజయ్, షేక్ అబ్దుల్ హకీం జాని, చెరుకుమల్లి సింగారావు, బుర్రా నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఇవి కాక అనేక ప్రత్యేక బహుమతులు అందించారు. పౌరాణిక పద్యనాటక విభాగంలో ప్రత్యేక ప్రశంస శ్రీమతి సురభి ప్రభావతి, శ్రీమతి విజయరాణి, ఉత్తమ నటుడు కె. సూర్యనారాయణ, ఉత్తమ నటి శ్రీమతి కె.బి. పద్మా వతి, ఉత్తమ క్యారెక్టర్ నటుడు గవర సత్తిబాబు, ఉత్తమ క్యారెక్టర్ నటి ఎన్. తిరుమత, ఉత్తమ ప్రతి నాయకుడు సి. తిరుపతి నాయుడు, ఉత్తమ హాస్యనటి శ్రీమతి హసీనా, ఉత్తమ బాలనటుడు సురభి యశోధర్, ఉత్తమ సంగీతం కంది త్రినాథరావు, ఉత్తమ ఆహార్యం సి. శ్రీనివాసులు. ఉత్తమ రంగోద్దీ పనం సురభిరా యల్, ఉత్తమ రచన శారదాప్రసన్న, ఉత్తమ దర్శకత్వం ఎన్. సుబ్బరాజు, తృతీయ ఉత్తమ ప్రదర్శన కస్తూరి తిలకం, ద్వితీయ ఉత్తమ ప్రదర్శన మోహినీభస్మా సుర ఇత్యాది వారు పురస్కారాలను అందుకున్నారు. సాంఘిక నాటకం విభాగంలో ఉత్తమ నటుడు జరుగుల రామారావు, ఉత్తమ నటి, సురభి లలిత, ఉత్తమ క్యారెక్టర్ నటుడు దొంతి ప్రకాశ్, ఉత్తమ క్యారెక్టర్ నటి రాజేశ్వరి, ఉత్తమ ప్రతినా యకురాలు షణ్ముఖి నాగుమంత్రి, ఉత్తమ హాస్య నటుడు కొల్లా రాధాకృష్ణ, ఉత్తమ యువనటుడు పవన్‌కళ్యాణ్, ఉత్తమ యువనటి బి. రూపశ్రీ, ఉత్తమ సంగీతం లీలా మోహన్, ఉత్తమ ఆహార్యం, పి. శేషగిరిరావు, ఉత్తమ రంగాలంకరణ ఎస్. అనీల్, ఉత్తమ రంగోద్దీపనం సురభి, సంతోష్, ఉత్తమ రచన శ్రీశైల మూర్తి, ద్వితీయ ఉత్తమ ప్రదర్శన సిరికేళి (విశాఖపట్నం), ప్రత్యేక ప్రదర్శనగా జ్యూరి పురస్కారాన్ని అందరూ మంచివారే కానీ.... నాటిక వీరంతా పురస్కారాలను అందుకున్నారు. సాంఘిక నాటిక విభాగంలో జ్యూరీ పురస్కారాన్ని ఎల్.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ఉత్తమ నటుడు పవన్ కుమార్, ఉత్తమ నటి బి. రాజేశ్వరి, ఉత్తమ క్యారెక్టర్ నటుడు వై.బి. చౌదరి, ఉత్తమ క్యారెక్టర్ నటి అమృత వర్షిణి, ఉత్తమ ప్రతి నాయకుడు ఎన్. సూర్య, ఉత్తమ సహాయ నటుడు టి. వెంకటేశ్వరరావు, ఉత్తమ యువ నటి సింధూరి పూజిత, ఉత్తమ సంగీతం సాయి తేజ, ఉత్తమ ఆహార్యం పి. శేష గిరి, ఉత్తమ రంగాలంక రణ శివ, ఉత్తమ రంగోద్దీపనం ఫణి,శివ,రామకృష్ణ, ఉత్తమ రచన పరమాత్ముని శివరాం, ఉత్తమ దర్శకత్వం సుఖమంచి కోటేశ్వరరావు, తృతీయ ఉత్తమ ప్రదర్శన భువి కోరని భ్రమణం, ద్వితీయ ఉత్తమ ప్రదర్శన ఎక్కడో ఏదో ఇత్యాది వారు పురస్కారాలను అందుకున్నారు. శ్రీలక్ష్మీకూచిపూడి నృత్య కళాకేంద్రానికి చెందిన చిన్నారులు నాట్యగురువు ఏ. వెంకటలక్ష్మి పర్యవేక్షణలో చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**- వ్యాసం, ఫోటోలు**

షేక్ అబ్దుల్ హకీం జాని, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
తెనాలి. చరవాణి: 9949429827



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025


మీనాక్షి చౌదరి మిస్ గ్రాండ్ ఇండియా గెలిచిన అందం. ఆలోచనాత్మక నటనతో ప్రేక్షకులను ఆకర్షించిన హీరోయిన్. శాంతమైన స్వభావం, ఆకర్షించే కళ్ళతో పాత్రలకు న్యాయం చేసే ప్రతిభ మీను సొంతం. ప్రతి సినిమాలో అందం, యాక్టింగ్ టాలెంట్ తో అందరిని ఆకట్టుకుంటుంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ఫుల్ బిజీగా ఉంది. పాన్ ఇండియా, భారీ ప్రాజెక్ట్స్‌లో నటిస్తోంది. నాగ చైతన్య NC24 సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. మైథలాజికల్ థ్రిల్లర్ లో విరూపాక్ష దర్శకుడు కార్తిక్ వర్మ దండు దర్శకత్వంలో NC24. ఆఫ్-స్క్రీన్ లో కూడా చార్మ్, వినయం, తెలివితేటలతో అభిమానులను ఆకర్షిస్తోంది. వ్యక్తిగత జీవితం, వెల్నెస్, పాజిటివిటీ లో మీనాక్షి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. రీసెంట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి (Meenakshi Chaudhary) సోషల్ మీడియాలో హవా నడిపిస్తోంది. రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్ అందుకున్న ఈ బ్యూటీ.. గత కొన్ని రోజులుగా ఆన్ లైన్ మాధ్యమాలపై హల్చల్ చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా దూసుకుపోతుంది మీనాక్షి. గతేడాది 'ది గోట్' మూవీలో మెరిసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత 'లక్కీ భాస్కర్' సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చింది. ఆ వెంటనే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో హిట్ కొట్టేసింది. సంక్రాంతి కానుకగా విడుదలైన సంక్రాంతికి వస్తున్నాం మూవీ, నేటికీ థియేటర్స్‌లో సత్తా చాటుతోంది. జనవరి 14వ తేదీన విడుదలైన ఈ సినిమా థియేటర్లలో సందడి భారీ వసూళ్ళు రాబట్టింది. అనిల్ రావిపూడి రూపొందించిన ఈ సినిమాలో వెంకటేష్ హీరోగా నటించగా.. ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించారు. వెంకీ భార్యగా ఐశ్వర్య రాజేష్, లవర్ గా మీనాక్షి చౌదరి తమ నటనతో ప్రేక్షకుల మనసు దోచేశారు.








సూపర్‌స్టార్ మహేష్ హీరోగా దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ చిత్రం 'వారణాసి'. శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తోన్న చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా కీలక పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ మేరకు గ్లోబ్ ట్రాటర్ అంటూ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించిన చిత్రయూనిట్ ఈ కార్యక్రమంలోనే టైటిల్‌ను, హీరో ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, సినిమా స్థాయిని చాటేలా ఓ టీజర్ (వారణాసి టు ది వరల్డ్)ను కూడా రిలీజ్ చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బజ్ క్రియేట్ చేసిన ఈ కార్యక్రమంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్‌తో పాటుగా చిత్రయూనిట్ పాల్గొంది. ఇక ఈ ఈవెంట్‌లో... సూపర్‌స్టార్ మహేష్ బాబు మాట్లాడుతూ .. 'మా నాన్న గారు చెప్పిన ప్రతీ మాటను నేను విన్నాను. ఒక్క మాట తప్పా. పౌరాణిక పాత్రలు పోషించమని చెప్పిన మాటను మాత్రం నేను వినలేదు. ఈ చిత్రంతో ఆ కోరిక కూడా నెరవేరింది. మా నాన్నగారు ఎక్కడున్నా కూడా నా మాటల్ని విని సంతోషిస్తారు. ఆయన ఆశీస్సులు ఎప్పుడూ మనతోని ఉంటాయి. 'వారణాసి' నా డ్రీమ్ ప్రాజెక్ట్. ఇలాంటి అవకాశం జీవితంలో ఒకసారి మాత్రమే వస్తుంది. అందరినీ గర్వపడేలా చేస్తాను. ముఖ్యంగా నా దర్శకుడ్ని గర్వపడేలా చేస్తాను. ఈ చిత్రం రిలీజ్ అయినప్పుడు మన భారతీయులంతా గర్వపడతారు. ఇది కేవలం టైటిల్ అనౌన్స్‌మెంట్ మాత్రమే. ముందు ముందు ఎలా ఉండబోతోందో మీ (అభిమానులు) ఊహకే వదిలేస్తున్నాను.అభిమానుల ప్రేమ, సపోర్ట్ ఎప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. మీ ప్రేమకు నేను ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. మీ అందరికీ నేను చేతులెత్తి దండం పెడతాను, నాకు అది మాత్రమే తెలుసు. ఈ ఈవెంట్‌ను మేమెంతో కష్టపడి మీ (అభిమానులు) కోసం ఏర్పాటు చేశాం. అందరూ క్షేమంగా తిరిగి ఇంటికి వెళ్లండి' అని అన్నారు.

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ .. 'నాకు రామాయణం, మహాభారతం అన్నా చాలా ఇష్టం. మహాభారతం తీయాలనేది నా డ్రీమ్ అని చాలా సార్లు చెప్పాను. ఈ మూవీని మొదలు పెట్టినప్పుడు రామాయణంలోని ఓ ముఖ్యమైన ఘట్టాన్ని తీస్తానని నేను అనుకోలేదు. కానీ ఒక్కో సీన్ రాస్తుంటే.. ఒక్కో డైలాగ్ వస్తుంటే.. షాట్‌ని ఊహించుకుంటూ ఉంటే.. నేల మీద కాకుండా గాల్లో విహరిస్తున్నట్టుగా అనిపించింది. మహేష్ బాబుని రాముడి గెటప్‌లో ఫోటో షూట్ చేస్తుంటే రోమాలు నిక్కబొడుచుకున్నాయి. ఆ ఫోటోని వాల్ పేపర్‌గా పెట్టుకున్నాను. ఎవరైనా చూస్తారేమో అని మళ్లీ తీసేశాను. ఇప్పటి వరకు **60** రోజుల పాటు షూట్ చేశాం. ప్రతీ పాయింట్‌లో సబ్ పాయింట్ ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం. నేను ఇంత వరకు చేసిన చిత్రాలన్నింటిలోకెల్లా మెమరబుల్ సినిమాగా 'వారణాసి' నిలుస్తుంది. సెట్‌కి వస్తే మళ్లీ తిరిగి వెళ్లే వరకు మహేష్ బాబు ఫోన్‌ను వాడరు. మహేష్ బాబులా నేను కూడా ఫోన్ వాడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తా. ఈ విషయంలో మహేష్‌ని ఫాలో అయ్యేందుకు ప్రయత్నిస్తాను' అని అన్నారు.

మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ .. 'ఒక రోజు రాజమౌళి దగ్గరి నుంచి నాకు మెసెజ్ వచ్చింది. 'హాయ్.. నేను రాజమౌళిని.. నేను నెక్ట్స్ చేయబోతోన్న ప్రాజెక్ట్‌లో విలన్ పాత్ర అద్భుతంగా వస్తోంది.. మీరు చేసేందుకు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నారా' అని మెసెజ్ వచ్చింది. వెంటనే రాజమౌళి గారి ఆఫీస్‌కి వెళ్లి ఆయన్ను కలిశాను. ఐదు నిమిషాలు నెరేట్ చేశాక నా మైండ్ బ్లాక్ అయింది. ఆయన స్టోరీని నెరేట్ చేసిన తీరు, ఆయన చెప్పే విధానం, ఆయన విజన్ చూసి షాక్ అయ్యాను. అలా మూడు గంటల పాటు నాకు నెరేట్ చేశారు. ఈ చిత్రం అద్భుతంగా ఉండబోతోంది. ఇందులో మహేష్ బాబు విశ్వరూపం చూస్తారు. ప్రియాంక చోప్రాతో కలిసి నటిస్తుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

భారతీయ నటి ప్రియాంక చోప్రా మాట్లాడుతూ .. "వారణాసి' చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన రాజమౌళి గారికి, నన్ను నమ్మిన నా నిర్మాత కేఎల్ నారాయణ గారికి థాంక్స్. మహేష్ బాబు చాలా మంచి వ్యక్తి. ఆయన అద్భుతమైన నటుడు. నమ్రత, సితార వల్ల హైదరాబాద్ నాకు సొంత ఇంటిలా మారిపోయింది. వారంతా నన్ను ఎంతో బాగా చూసుకుంటున్నారు. పృథ్వీరాజ్ ఇందులోని పాత్రతో అందరినీ చాలా భయపెడతాడు. కానీ బయట మాత్రం పృథ్వీరాజ్ చాలా మంచి వ్యక్తి. ఈ చిత్రం పూర్తయ్యేలోపు నేను పూర్తిగా తెలుగు నేర్చుకుని, తెలుగులోనే స్పీచ్ ఇస్తాను' అని అన్నారు.

స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ .. "వారణాసి' చిత్రంలో మహేష్ బాబు నటన చూసి మాటలు రాలేదు. ఓ ముప్పై నిమిషాల సీన్ ఉంటుంది.. అది ఇంకా నా మైండ్‌లో తిరుగుతూనే ఉంది. సీజీ చేయలేదు.. డబ్బింగ్ లేదు.. ఆర్ఆర్ లేదు.. ఎలాంటి వర్క్ చేయలేదు.. కానీ అందులో మహేష్ బాబు తాలుకా విశ్వరూపం చూసి నాకు మాటలు రాలేదు. ఆ సీన్ నన్ను మంత్రముగ్దుడ్ని చేసింది. సినిమా చూసిన తరువాత ఆడియెన్స్ కూడా అదే ఫీలవుతారు' అని అన్నారు.

ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి మాట్లాడుతూ .. 'మహేష్‌బాబు, మణిశర్మ కాంబోలో వచ్చిన 'పోకిరి' అంటే నాకు చాలా ఇష్టం. నేను క్లాస్ ట్యూన్స్ మాత్రమే ఇస్తానని, మాస్ బీట్స్ ఇవ్వలేనని కొంత మంది అంటుంటారు. కానీ ఈ సారి 'వారణాసి'లో బీట్స్ చూస్తారు. క్లాస్ నాదే.. బీట్స్ నాదే.. ఆ బీట్స్‌తో మహేష్ బాబు అభిమానుల గుండెల్లో చిరస్థానం దక్కుతుంది' అని అన్నారు.

నిర్మాత ఎస్ ఎస్ కార్తికేయ మాట్లాడుతూ .. 'నేను చిన్న చిన్న చిత్రాలు చేసుకుంటూ నిర్మాతగా ఎదుగుతున్నాను. నేను ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కి నిర్మాతగా వ్యవహరిస్తానని అనుకోలేదు. ఈ స్థాయికి రావడానికి నాకు ఇంకో పదేళ్లు పడుతుందని అనుకున్నాను. కానీ నాకు ఈ 'వారణాసి'తో చాలా త్వరగా అవకాశం వచ్చింది. నేను ఇలా మొదటి సారిగా గ్లోబల్ ప్లాట్ ఫాం మీద నిల్చుని నిర్మాతగా మాట్లాడుతున్నాను. ఇండియన్ సినిమాని గ్లోబల్ లెవెల్‌గా తీసుకెళ్లేందుకు మళ్లీ మేం మరొక ప్రయత్నం చేస్తున్నామ'ని అన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025


మిషా నారంగ్ ఒక భారతీయ చిత్ర నటి, తెలుగు సినిమా పరిశ్రమలో ప్రధానంగా పనిచేశారు. మిషా మునుపటి థియేటర్లలోకి వచ్చిన చిత్రం 2021 సంవత్సరంలో తెల్లవారితే గురువారం.  నా స్వస్థలం హరియాణాలోని కురుక్షేత్ర. ప్రస్తుతం సినిమాల్లో రాణించాలని ముంబయిలోనే ఉంటున్నా. అలా ఆడిషన్స్ ఇస్తూ అవకాశాల కోసం చూస్తుండగా ‘తెల్లవారితే గురువారం’లో ఆఫర్ వచ్చింది. కెమెస్ట్రీలో డిగ్రీ పూర్తి చేశా.

2019లో ముందు ‘మిస్సింగ్’అనే చిత్రంలో నాకు అవకాశం వచ్చింది. తర్వాత కరోనా కారణంగా ఆ చిత్ర షూటింగ్ వాయిదా పడింది. ఆ సమయంలోనే వారాహి సంస్థ వాళ్లు నా ప్రొఫైల్ చూశారు. నన్ను సంప్రదించి కథ వివరించారు. వింటున్నప్పుడే చాలా ఎగ్జైటింగ్‌గా ఫీలయ్యా. ఇందులో నా పాత్ర పేరు ‘మధు’. నిజ జీవితంలో ఆ పాత్ర మాదిరిగానే నా మనస్తత్వం ఉంటుంది. దీంతో వెంటనే ఓకే చెప్పేశా. పాత్రలో అనేక కోణాలుంటాయి.



లి ఈ చిత్రంలోని పాటలన్నీ బాగుంటాయి. ‘ఏమైంది..’అంటూ సాగే పాట నాకు చాలా ఇష్టమైంది. ఇక కథ విషయానికొస్తే తెల్లవారితే గురువారమనగా పెళ్లి జరగబోతున్న క్రమంలో అనుకోకుండా ఎదురయ్యే సమస్యల సమాహారమే ఈ చిత్రం.

వారాహి వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలో పనిచేయడం చాలా ఆనందం ఉంది. ఇందులో నా సహనటులైనా సింహా కోడూరి, చిత్రతో మంచి అనుబంధం ఏర్పడింది. ముఖ్యంగా సింహాతో కలిసి నటిస్తున్నప్పుడు ఎంతో ప్రోత్సహించేవాడు. డైరెక్టర్ మణికాంత్ సీన్స్ వివరించే విధానం చాలా బాగుంటుంది. నేను తెలుగు భాషకు కొత్త కావడంతో నాకున్న సందేహాలు తీర్చేవారు. అలాగే చిత్రతో గతంలో ఒక థియేటర్ షోలో కలిసి నటించాను. ఇప్పుడు బాగా ఫ్రెండ్స్ అయ్యాం. తెలుగు ఇండస్ట్రీలో భాగమవ్వడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా.

నటి సాయిపల్లవి అంటే ఎంతో ఇష్టం. ఎంతో సహజంగా నటిస్తుంది. ‘ఫిదా’ చిత్రం ఎన్నో సార్లు చూశా. అలాగే విజయ్ దేవరకొండ, కాజల్  అగర్వాల్‌లను ఎంతో అభిమానిస్తా.

ఇక మా కుటుంబ విషయానికొస్తే తండ్రి ఓ కళాశాలకు ప్రిన్సిపాల్, అమ్మ టీచర్. అందరూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవాళ్లే. నేనూ వారి బాటలోనే నడుద్దామనుకున్నా. కానీ, నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో ఈ రంగంలోకి వచ్చా.

ఒక్క సినిమాతో చాలా మందికి లైఫ్ టర్న్ అవుతుంది. స్టార్ హీరోల సరసన ఓడి కట్టే అవకాశం అందుకుంటున్నారు... అలాంటి కుర్ర హీరోయిన్లలో ఒకరు దివ్యభారతి.. బ్యాచిలర్‌తో కన్నడ సినీ రంగంలోకి అడుగుపెట్టింది దివ్యభారతి. మొదటితోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీలో రొమాంటిక్ సీన్లతో రెచ్చిపోయి నటించింది..బ్యాచిలర్ మూవీ తర్వాత జర్నీ అనే వెబ్ సిరీస్ చేసింది. ఇక ఇప్పుడు తమిళ, తెలుగు భాషల్లో కలిపి ఏకంగా ఐదు సినిమాలు లైన్‌లో పెట్టింది. ఆచితూచిలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది... సుడిగాలి సుధీర్ హీరోగా తెరకెక్కుతున్న మూవీ గోట్‌లో నటించింది. మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని త్వరలోనే ప్రేక్షకులు ముందుకు రాబోతుంది. ఇది కనుక హిట్ అయితే తెలుగులో అవకాశాలు క్యూ కట్టే అవకాశం ఉంది.. తమిళ హీరో మ్యూజిక్ డైరెక్టర్ జీవి ప్రకాష్‌తో ఈ అమ్మడు కొన్ని సినిమాలు చేసింది. ఆ సినిమాలు మంచి టాక్‌ని అందుకున్నాయి. అయితే వీరిద్దరి మధ్య రిలేషన్ ఉందని గీత కొద్ది రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి... ఆ వార్తలకి ఒక్క మాటలో చెక్ పెట్టేసింది హీరోయిన్... సోషల్ మీడియలో యాక్టివ్‌గా ఉంటుంది. లేటెస్ట్ ఫొటోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేస్తూ కుర్రకారు మతిపోగొడుతుంది. తాజాగా చీరలో సొగసులతో చెమటలు పట్టించింది ఆ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం నవంబర్ 21 2025




అందాల బ్యూటీ నిధి అగర్వాల్ మళ్లీ ట్రెండింగ్‌లో ఉంటుంది. ఎన్నో అంచనాలు పెంచుకున్న హరిహర వీరమల్లు తర్వాత ఇప్పుడు ఆశలన్నీ ప్రభాస్ ది రాజాసాబ్ మూవీపైనే పెట్టుకుంది. అది గనక హిట్ అయితే తనకు మళ్లీ వరుస ఛాన్సులు వస్తాయని వెయిట్ చేస్తోంది. అదే టైమ్‌లో బాలీవుడ్‌లో వచ్చే ఆఫర్లను వదులుకోకుండా చేస్తోంది.

సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా సరే తన అందాలను మాత్రం దాచుకోకుండా సోషల్ మీడియాలో చూపిస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి రెచ్చిపోయింది. ఈ సారి చీరకట్టులో చింపేసింది. తన అందాల నిధులన్నీ చూపిస్తూ కుర్రాళ్లకు పిచ్చెక్కించేసింది. ఈ ఫొటోలు క్షణాల్లోనే వైరల్ అయిపోతున్నాయి. ఎంత అందంగా ఉందో అంటూ కామెంట్లతో నింపేస్తున్నారు కుర్రాళ్లు. నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో పెట్టే ఫోటోలకు ఫ్యాన్స్ ఫిదా అవుతుంటారు. భారీ అందాల ప్రదర్శనతో నిధి అగర్వాల్ ఫాలోయింగ్‌ను కాపాడుకుంటూ వస్తోంది. గత కొన్నేళ్లుగా సరైన సినిమాలు లేకపోయినా, హీరోయిన్‌గా తెరపైకి రాకపోయినా కూడా నిధి అగర్వాల్ క్రేజ్ మాత్రం అలానే ఉంది. నెట్టింట్లో ఆమె వదిలే ఫోటోలు, చేసే ఫోటో షూట్లతోనే ఆమె ఫాలోయింగ్, క్రేజ్, డిమాండ్ ఇంకా స్థిరంగా ఉంది. ఇక ఆమె ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న చిత్రాలు రిలీజ్‌కు రెడీగా ఉన్న సంగతి తెలిసిందే.

నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించిన హరిహర వీరమల్లు, రాజా సాబ్ చిత్రాలు ఎప్పటికప్పుడు ఆలస్యం అవుతూనే ఉన్నాయి. ఈ రెండు చిత్రాలు పలు మార్లు వాయిదాలు పడుతూ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఎట్టకేలకు వీరమల్లు మూవీ జూలై చివరి వారంలో రాబోతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్‌ను కూడా ప్రకటించారు. ఇక రాజా సాబ్ అయితే ఈ ఏడాది ఎండింగ్ అంటే డిసెంబర్ 5న ఆడియెన్స్ ముందుకు రానుంది.

ఇంట్రెస్టింగ్‌గా సతీ లీలావతి మోషన్ పోస్టర్

అలా ఈ ఏడాది రెండు చిత్రాలతో నిధి అగర్వాల్ సందడి చేయబోతోందన్న మాట. ఇక ఈ రెండు చిత్రాల్లో నిధి పర్ఫామెన్స్ బాగుండి.. పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తే తెలుగులో మళ్లీ అవకాశాలు పెరుగుతాయి. లేదంటే ఇక మళ్లీ నిధి అగర్వాల్ అందాల ఆరబోత మీదే ఆధార పడి ఉండాల్సి వస్తుంది. ఇస్మార్ట్ శంకర్ తప్పా ఆమె కెరీర్‌లో చెప్పుకోదగ్గ కమర్షియల్ హిట్ సినిమా పడలేదన్న సంగతి తెలిసిందే.

అక్కినేని హీరోలతో ఎంట్రీ ఇచ్చిన ఈ భామకు ఇస్మార్ట్ శంకర్ రూపంలో హిట్టు దక్కింది. కానీ ఆ తరువాత ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. కరోనా వల్ల మరింత గ్యాప్ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ రెండు చిత్రాలతో నిధి సందడి చేయనుంది. ఈ క్రమంలో నిధి అగర్వాల్ తాజాగా కొన్ని హాట్ ఫోటోలను షేర్ చేశారు. ఇందులో ఆమె ఫోటోల కంటే పెట్టిన క్యాప్షన్, అందులో ఎమోజీనే ఎక్కువగా ట్రెండ్ అవుతోంది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం నవంబర్ 21 2025











ట్రెడిషనల్ లుక్‌లో ప్రియాంక అందాలు

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



రకుల్ ప్రీత్ సింగ్